
మణుగూరు టౌన్: కుమ్మరి బజార్‌లో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం


మణుగూరు టౌన్: ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# రేగా గెలవాలి.. అభివృద్ధి సాగాలి

మణుగూరు టౌన్, నవంబర్ 22: బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావును గెలిపించాలని, నియోజకవర్గ అభివృద్ధిని కొనసాగించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు బుధవారం మండలంలోని కుమ్మరి బజార్, బాంబే కాలనీ, ఎక్సలెంట్ పాఠశాల ఏరియాల్లో ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం రావాల్సిందేనని అన్నారు. వేల కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చి పినపాక నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిన రేగా కాంతారావును కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

**ఇంటింటి ప్రచారం**

ఆళ్ళపల్లి,నవంబర్ 22: రేగా కాంతారావు గెలుపే లక్ష్యంగా ఎంపీపీ కొండ్రు మంజుభార్గవి, బీఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు పాయం నరసింహారావు, షేక్ బాబా ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు ముమ్మరంంగా ప్రచారం చేస్తున్నారు. ఆళ్ళపల్లిలోని డబుల్ బెడ్‌రూం కాలనీ, రాఘవాపురం పంచాయతీలో బుధవారం ఇంటింటికీ వెళి ఓటర్లను కలిశారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నాయకులు రామయ్య, ప్రేమకళ, రాంబాబు, అఫీజ్, వెంకటేష్, సతీష్, ఆరిఫ్, కిషోర్‌బాబు, భద్రం, ప్రసాద్, రవికుమార్, ఖయ్యూం, ప్రవీణ్, నరేష్, సమ్మయ్య, సాంబయ్య, సుధాకర్, బాబు, సాయన్న, రవి, సత్యం పాల్గొన్నారు.

బూర్గంపహాడ్, నవంబర్ 22: రేగా కాంతారావును గెలిపించాలని కోరుతూ బూర్గంపహాడ్‌లో బీఆర్ఎస్ నాయకులు-ప్రజాప్రతినిధులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సిరిపురం స్వప్న, జక్కం సర్వేశ్వరరావు, సోహెల్‌పాషా, గంగరాజు పాల్గొన్నారు.

సారపాక, నవంబర్ 22: పారిశ్రామిక వాడ సారపాకలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు బుధవారం ఇంటింటి ప్రచారం చేశారు. బిక్కసాని శ్రీనివాసరావు, గోపిరెడ్డి రమణారెడ్డి, జలగం జగదీష్, వల్లూరిపల్లి వంశీకృష్ణ, సానికొమ్ము శంకర్‌రెడ్డి, కొనకంచి శ్రీను, గుల్‌మహ్మద్, బెజ్జంకి కనకాచారి, బాలి శ్రీహరి, చట్టి ఆంజనేయులు, చుక్కపల్లి బాలాజీ, బిట్రా సాయిబాబా, ఖాదర్, సోము లక్ష్మిచైతన్యరెడ్డి, పూర్ణ, కోటమర్తి వెంకటేశ్వర్లు, రామారావు పాల్గొన్నారు.

పినపాక, నవంబర్ 22: మండలంలోని పెంటన్నగూడెంలో నాయకులు, ప్రజాప్రతినిధులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కొండేరు రాము, పురుషోత్తం, వెంకటనారాయణ, సంతోష్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.


ఆళ్ళపల్లి: బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకుల ప్రచారం


బూర్గంపహాడ్: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


పినపాక: పెంటన్నగూడెంలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం


కరకగూడెం: చొప్పాలలో ఇంటింటి ప్రచారం

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

అశ్వారావుపేట, నవంబర్ 22: పట్టణంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. పట్టణంలో రాత్రి వేళ ప్రయాణికుల ఆటో రోడ్డుపై ఆగింది. ఇంజిన్ స్టార్ట్ కాకపోవడంతో అందులోని ప్రయాణికులు కిందికి దిగి, దానిని స్టార్ట్ చేసేందుకు వెనుక నుంచి ముందుకు నెడుతున్నారు. అదే సమయంలో తన ఇంటికి అటుగా వెళ్తున్న పట్టణంలోని జలగం నగర్‌కు చెందిన అల్లూరి అరుణ(42), ఆ ప్రయాణికులకు తోడుగా తాను కూడా ఆటోను ముందుకు నెడుతున్నది. సరిగ్గా అదే సమయంలో.. వెనుక నుంచి వేగంగా వచ్చిన మినీ వ్యాన్.. ఆటోను నెడుతున్న వారిని ఢీకొంది. అల్లూరి అరుణ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందింది. ప్రమాద స్థలాన్ని ఎస్సై శ్రీకాంత్ పరిశీలించి వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి భర్త గతంలోనే చనిపోయాడని, ఆమె తరపున ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై చెప్పారు.

## బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం

ఎర్రుపాలెం, నవంబర్22: మండలంలోని గ్రామాల్లో మధిర ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు గెలుపు కోరుతూ ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుపై ఓట్లు వేసి అభ్యర్థి లింగాల కమల్‌రాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు దేవరకొండ శిరీష, శీలం కవిత, మొగిలి అప్పారావు, షేక్ మస్తాన్‌వలీ, మూల్పూరి శ్రీనివాసరావు, చిన్నంరాము, గుర్రాల పుల్లారెడ్డి, శ్రీపాలశెట్టి తిరుపతిరావు, షేక్ హుస్సేన్, బాబుసాహెబ్, షేక్ బాజీ, వెంకయ్య, రవి, భాస్కర్, సుధీర్ పాల్గొన్నారు.

చింతకాని, నవంబర్ 22 : మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్‌కు ఓట్లు వేయాలంటూ ఆయన కూతురు అభిజ్ఞ బుధవారం ఓటర్లను అభ్యర్థించారు. రామకృష్ణాపురంతో పాటు పలు గ్రామాల్లో తన తండ్రి గెలుపు కోసం ఆమె బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోలోని అంశాలను పల్లెల్లోని ఓటర్లకు వివరిస్తూ ఓట్లు వేయాలని కోరారు. నాయకులు కురుగుంట్ల రవీందర్‌రెడ్డి, కన్నెబోయిన కుటుంబరావు, శెట్టి సురేశ్, పిన్నెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇంటి నుంచి ఓటేసిన 42 మంది


ఇంటి వద్ద ఓటింగ్ నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు

సారపాక, నవంబర్ 22: అసిస్టెంట్ ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్, తహసీల్దార్ తిరుమలాచారి పర్యవేక్షణలో మండలంలో మొత్తం 42 మంది ఇంటి నుంచి ఓటు వేశారు. ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సిబ్బంది, అధికారులు కలిసి దరఖాస్తు చేసిన దివ్యాంగులు, వయోవృద్ధుల ఇళ్లకు వెళ్లి ఓటు వేయించారు.

## ఓటింగ్‌ను సజావుగా నిర్వహించాలి


శిక్షణ ఇస్తున్న రిటర్నింగ్ ఆఫీసర్ ప్రతీక్‌జైన్

మణుగూరు టౌన్, నవంబర్ 22: ఈ నెల 30న ఎన్నికలను అధికారులు, సిబ్బంది సజావుగా నిర్వహించాలని పినపాక ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ కోరారు. పీవోలు, ఏపీవోల శిక్షణా కార్యక్రమం బుధవారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగింది. పినపాక నియోజకవర్గంలోని 244 బూత్‌లలో పోలింగ్ నిర్వహణకు వీవీ ప్యాట్‌లు, ఈవీఎంలపై అధికారులు శిక్షణ ఇచ్చారు. ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.. ప్రతి బూత్‌లో వంద శాతం ఓటింగ్ నమోదయ్యేలా చూడాలని, ఓటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో మొత్తం 488 మంది పీవీలు, ఏపీవోలకు గాను 275 మందికి తొలి రోజు శిక్షణ ఇచ్చారు. భద్రాచలం, ఇల్లందు, కొత్తగూడెం, అశ్వారావుపేట నుంచి వచ్చిన పీవోలు, ఏపీవోలు 230 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారని, మిగిలిన వారు ఈ నెల 29న ఓటు హక్కును వినియోగించుకుంటారు. కార్యక్రమంలో పినపాక ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్, తహసీల్దార్ రాఘవరెడ్డి, అబ్జర్వర్ హరికిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెసోళ్లు రైతు ద్రోహులు : మంత్రి సత్యవతి


మాట్లాడుతున్న మంత్రి సత్యవతి రాథోడ్

బయ్యారం, నవంబర్ 22: కాంగ్రెస్ వాళ్లు రైతు ద్రోహులని మంత్రి సత్యవతి రాథోడ్ విమర్శించారు. కరెంటు ఇవ్వకుండా అన్నదాతలను ఆరిగోస పెట్టిన నీచ చరిత్ర వారిదేనని దుయ్యబట్టారు. బయ్యారం మండలంలో బుధవారం పర్యటించిన ఆమె.. బీఆర్ఎస్ ఇల్లెందు నియోజకవర్గ అభ్యర్థి హరిప్రియానాయక్‌తో కలిసి అల్లిగూడెం , పందిపంపుల, కొత్తగూడెం, కస్తూరినగర్ గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో సుమారు 50 ఏళ్లపాటు కాంగ్రెస్ పార్టీ దేశాన్ని, ఉమ్మడి రాష్ట్రాన్ని పాలించిందని అన్నారు. కానీ ఆ మొత్తం పాలనలో రైతులకుగానీ, ప్రజలకుగానీ చేసిన మేలు ఏమీ లేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో పంటలకు సరిగా నీరు అందక, సరైన కరెంటు లేక అన్నదాతలు అనేక ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. క్రాప్ హాలీడేల పేరుకు కూడా కాంగ్రెస్ పార్టీయే బ్రాండ్ అంబాసిడర్ అని ధ్వజమెత్తారు. ఇలాంటి పార్టీకి రైతులు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అలాగే, 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ఇల్లెందు అభ్యర్థి హరిప్రియ మాట్లాడుతూ.. రూ.1,800 కోట్ల నిధులు తెచ్చి ఇల్లెందు నియోజకవర్గాన్ని తీర్చిదిద్దానని వివరించారు. గార్ల, ఇల్లందులో 100 పడకల ఆసుపత్రులు కట్టుకున్నామని, ఇల్లందు బస్ డిపో సాధించుకున్నామని చెప్పారు. యువతకు ఉపాధి కల్పించే బయ్యారం ఉక్కు పరిశ్రమ విషయంలో కేంద్రంపై పోరాటం చేసేందుకు రెండు సార్లు దీక్ష చేసినట్లు చెప్పారు. నియోజక వర్గంలోని వేల ఎకరాలకు పైగా నీటిని అందించే సీతారామ ప్రాజెక్ట్ తో ఈ ఇల్లందు సస్యశామలంగా మారనుందని అన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటు ప్రజలకు సేవ చేసే అదృష్టం దక్కిందని మరోమారు అవకాశం ఇస్తే మరింత సేవ చేస్తానని అన్నారు. ఓడి పోయినప్పటికి బీఆర్ఎస్ పార్టీ పదవి కట్టబెడితే కనకయ్య పార్టీని వీడి సోంత ప్రయెజనం కోసం కాంగ్రెస్‌లో చేరారని , అలాంటి వారికి ప్రజలు బుద్ధి చెప్పలని అన్నారు. ఎమ్మెల్యే సమక్షంలోఅల్లిగూడెం, చెరువు ముందు కోత్తగూడె, జగ్గు తండా, గౌరారానికికు చెందిన 350 కుటుంభాలు బీఆర్ఎస్‌లో చేరాయి.